క్లుప్తంగా

గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తుల ఆహ్వానం

గూడూరు: గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లిష్ సబ్జెక్టు బోధించేందుకు గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ ఇంగ్లిష్‌లో 50 శాతానికిపైగా మార్కులు సాధించిన వారు అర్హులని, ఆసక్తి గల వారు ఈ నెల14వ తేదీన ఉదయం 10 గంటలకు కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూకు ధ్రువపత్రాలతో హాజరు కావాలని సూచించారు.

పంటకోత ప్రయోగంపై శిక్షణ



మాట్లాడుతున్న ఏడీఏ సాలు రెడ్డి

గూడూరు: స్థానిక వ్యవసాయ కార్యాలయంలో బుధవారం ఏఓ, ఏఈఓ, సిబ్బందికి పంట కోత ప్రయోగంపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాఖ కర్నూలు ఏడీఏ సాలు రెడ్డి హాజరై శిక్షణను పర్యవేక్షించారు. పంట కోత ప్రయోగం ద్వారా పంటలో ఎంత దిగుబడి వస్తుందని ముందుగానే అంచనా వేయవచ్చన్నారు. మండలంలో ర్యాండమ్‌గా సర్వే నంబర్లు సెలక్టు చేసి అందులో 5/5 అడుగుల విస్తీర్ణంలో పంట కోత చేపట్టి ప్రయోగం చేయాలన్నారు. పంట కోత ప్రయోగం ఎలా చేపట్టాలనే విషయాన్ని స్టాటిస్టికల్ అధికారి భాస్కర్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ ఏఓలు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు



గోరంట్లలో వార్డు మెంబర్ స్థానానికి నామినేషన్ దాఖలు చేస్తున్న పుల్లగుమ్మి శ్యామల

కోడుమూరు రూరల్: మండలంలోని గోరంట్ల గ్రామంలో వార్డు మెంబర్–6 స్థానానికి పుల్లగుమ్మి శ్యామల అనే మహిళ బుధవారం నామినేషన్ దాఖలు చేసినట్లు ఎంపీడీఓ చంద్రశేఖర్ తెలిపారు. మొదటిరోజు గోరంట్ల, ప్యాలకుర్తి గ్రామ పంచాయతీలోని వార్డుమెంబర్ స్థానాలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని, బుధవారం గోరంట్లలో ఒక నామినేషన్ దాఖలైనట్లు ఎంపీడీఓ చెప్పారు. గురువారంతో నామినేషన్ల గడువు ముగుస్తుందని ఎంపీడీఓ పేర్కొన్నారు. గోరంట్ల, ప్యాలకుర్తి గ్రామ పంచాయతీలఎన్నికల అధికారులు పీఆర్ ఏఈఈ గంగరాజు, ఈఓఆర్డీ మంజుల పాల్గొన్నారు.

ఒకేఒక్క నామినేషన్

కర్నూలు(న్యూటౌన్) : కర్నూలు మండలం ఆర్‌కె.దుద్యాల గ్రామంలో 4వ వార్డుకు షేక్ సుభాన్ బాషా అనే అభ్యర్థి ఒకే ఒక నామినేషన్ దాఖలు చేసినట్లు కర్నూలు ఎంపీడీఓ, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ అజాం ఖాన్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ఆర్‌కె దుద్యాల గ్రామంలో ఒకే ఒక నామినేషన్ దాఖలు కాగా, ఉల్చాల, జి.శింగవరం, దిగువపాడు గ్రామాల నుంచి ఒక్క నామినేషన్ కూడా రాలేదని వెల్లడించారు. మండల పరిధిలోని ఉల్చాలలో 11వ వార్డుకు, జి.శింగవరంలో 2వ వార్డుకు, దిగువపాడులో 8వ వార్డుకు, ఆర్‌కె దుద్యాలలో 4వ వార్డుకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.


రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి



పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

గడివేముల: రబీ సీజన్‌లో సాగు చేసిన ప్రతి పంటకు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని జిల్లా జలవనరుల కేంద్రం ఏడీఏ సరళమ్మ సూచించారు. బుధవారం మండల పరిధిలోని దుర్వేశి గ్రామంలో వరి పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ తక్కువ మోతాదులో మందులను వాడాలన్నారు. ప్రతి రైతు వ్యవసాయాధికారులు సూచనలు సలహాలు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చునన్నారు. కార్యక్రమంలో ఏఓలు హేమసుందర్‌రెడ్డి, ప్రభావతమ్మ, బీపీఏ వెంకటరవికుమార్ పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా చేపట్టండి



బీఎల్‌ఓలతో మాట్లాడుతున్న తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి

పాణ్యం : ఓటర్ల జబితాపై ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి ఆదేశించారు. బుధవారం రెవెన్యూ కార్యాలయంలో బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని 42 బూత్‌లకు సంబంధించి ఆయా బీఎల్‌ఓలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పక్కాగా వివరాలు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ మహేశ్వరరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

- వైఎస్సార్‌సీపీ నంద్యాల, కర్నూలు జిల్లాల అధ్యక్షులు ఎమ్మెల్యే కాటసాని, మేయర్ బీవై రామయ్య
- 19వ వార్డులో 'గడప గడపకు మన ప్రభుత్వం'
- పాణ్యం మండలంలో అభివృద్ధి పనుల ప్రారంభం



వృద్ధురాలికి సంక్షేమ క్యాలెండర్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని, మేయర్ బీవై రామయ్య

కల్లూరు: సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని నంద్యాల, కర్నూలు వైఎస్సార్‌సీపీ జిల్లాల అధ్యక్షులు ఎమ్మెల్యే కాట సాని రాంభూపాల్‌రెడ్డి, మేయర్ బీవై రామయ్య అన్నారు. బుధవారం కల్లూరు అర్బన్ 19వ వార్డు మారుతి నగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. వార్డులోని ఆయా కాలనీల్లో విస్తృతంగా పర్యటిస్తూ.. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ సంక్షేమ పథకాల బుక్‌లెట్లను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేయడానికి ప్రజా ప్రతినిధులందరం గడప గడపకు వస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సచివాలయ సిబ్బంది, వలంటీర్లు సకాలంలో తెలియజేస్తున్నారా? లేదా? అని ఆరా తీశారు. కాలనీల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలన్నారు. కాలనీ వాసులు తాగునీటి సమస్య, డ్రైనేజీ కాలువలు, సీసీ రోడ్లు నిర్మించాలని ఎమ్మెల్యే, మేయర్‌ను కోరారు. ఆయా సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.115 కోట్లు కేటాయింపు

కల్లూరు అర్బన్ ప్రాంతం రోజు రోజుకు విస్తరిస్తుండటంతో ఆయా కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ.115 కోట్లతో తొమ్మిది ఓవర్‌హెడ్ ట్యాంకులను నిర్మించేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. త్వరలోనే తాగునీటి సమస్య పరిష్కారమవుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేణుక, వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్లు నాగలక్ష్మిరెడ్డి, విక్రమసింహారెడ్డి, నారాయణరెడ్డి, కల్లూరు సింగిల్ విండో చైర్మన్ శివశంకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



తమ్మరాజుపల్లెలో ఓహెచ్‌ఆర్ ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమ పాలన

పాణ్యం: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమ పాలన సాధ్యమని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. దేశంలో సంక్షేమ, అభివృద్ధి అనతి కాలంలోనే చేసి చూపిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కడేనని చెప్పారు. బుధవారం మండల కేంద్రం పాణ్యంలో రూ.40లక్షలతో నిర్మించిన సచివాలయం–2 భవనాన్ని, తమ్మరాజుపల్లె గ్రామంలో రూ. 26లక్షలతో నిర్మించిన ఓహెచ్‌ఆర్ ట్యాంక్‌ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. అలాగే 21.60లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ. 5 లక్షలు మైనింగ్ నిధులతో నూతనంగా వేసిన సీసీరోడ్డును ప్రారంభించి కాలనీ వాసులు ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపారు. అలాగే పంచాయతీ నిధుల నుంచి రూ.3లక్షల వ్యయంతో నిర్మించి మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు.

నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగు

చిన్న వయస్సులోనే పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకొని నవరత్నాల పథకాలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారి జీవితాల్లో వెలుగు నింపారని ఎమ్మెల్యే అన్నారు. పార్టీలకు, వర్గాలకు అతీతంగా ప్రభుత్వ ఫలాలను అందిస్తున్నారని చెప్పారు.

ఎమ్మెల్యే పరామర్శ

అనారోగ్యంతో బాధపడుతున్న తమ్మరాజుపల్లె గ్రామ నాయకుడు పాలసుబ్బారెడ్డిని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి, ఎంపీపీ ఉసేన్‌బీ, వైస్ ఎంపీపీలు వెంకటేశ్వర్లు, పార్వతమ్మ, కోఆప్షన్ సభ్యులు జాకీర్‌హుసేన్, పాణ్యం సర్పంచ్ మేకల పల్లవి, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్‌రెడ్డి, తమ్మరాజుపల్లె సర్పంచ్ విజయగౌరి, ఎంపీటీసీ సభ్యులు వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాలలో పురోగతి సాధించాలి



సి.బెళగల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మత్స్యశాఖ డీడీ శ్యామల

సి.బెళగల్: ప్రభుత్వ భవనాల నిర్మాణాలలో పురోగతి సాధించాలని జిల్లా మత్స్యశాఖ డీడీ, మండల ప్రత్యేకాధికారిణి శ్యామల సూచించారు. ఆమె బుధవారం మండల అధికారులతో కలసి బురాన్‌దొడ్డి గ్రామంలో పర్యటించారు. స్థానిక గ్రామ సచివాలయం, ఆర్బీకే, హెల్త్ క్లినిక్, డిజిటల్ లైబ్రరీ భవనాల నిర్మాణాలను పరిశీలించారు. ఆయా శాఖల అధికారులు సిబ్బందితో మాట్లాడి నిర్మాణాలలో పురోగతి సాధించేలా చూడాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రం, జెడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. గ్రామ వలంటీర్ల సేవలు మెరుగుపడాలని, ప్రజల సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఉద్యోగులకు సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు కలిసి రుచి చూసి నిర్వాహకులకు సూచనలు చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమై విద్యా బోధన అంశాలు, మనబడి నాడు–నేడు పనుల పురోగతిపై చర్చించారు. పనులు వేగవంతం చేయాలని హెచ్‌ఎం నిర్మల వసంతకుమారి, ఉపాధ్యాయులకు సూచించారు. ఈఓఆర్డీ సందీప్, ఎంఈఓ ఆదాంబాష, తదితరులు ఉన్నారు.

ప్రజల చెంతకే సుపరిపాలన



వృద్ధురాలికి సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను అందజేస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్
- వెంకాయపల్లెలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

కర్నూలు (న్యూటౌన్): ప్రజల చెంతకే సుపరిపాలన తీసుకొచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ అన్నారు. బుధవారం కర్నూలు మండలం వెంకాయపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేకు సర్పంచ్ కె మాధురి, సొసైటీ చైర్మన్ శేషిరెడ్డి, ఎంపీటీసీ జ్యోతి, సచివాలయ కన్వీనర్లు వెంకటేశ్వర్లు, అనిల్, బాషా, వెంకాయపల్లె దేవస్థానం చైర్మన్ బేతం కృష్ణుడు, పూజారులు ఎల్లరాజు, పాలక మండలి సభ్యులు గోవర్ధన్ పూలమాలలు, గజమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిన సందర్భంగా శాలువాతో సన్మానించారు. అంతకుముందు మదరసాలో చిన్నపిల్లలను ఆప్యాయంగా పలికరించి, ఎంత మంది పిల్లలు ఖురాన్ నేర్చుకుంటున్నారని, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేను మదరసా కమిటీ సభ్యులు సత్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సర్పంచ్ మాధురి, సచివాలయ కన్వీనర్లు

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.

జగనన్న పాలనపై ప్రజల సంతృప్తి

ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు సంక్షేమ పథకాలు పొందుతూ సంతోషంగా ఉన్నారన్నారు. సీఎం వైఎస్ జగన్ పాలనపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తూ ప్రజల మనసులు గెలుచుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో కర్నూలు ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ–2 నెహేమ్యా, ఉప సర్పంచ్ వాసు, సచివాలయ కన్వీనర్లు వెంకటేశ్వర్లు, అనిల్‌బాషా, సుంకన్న, వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకులు అబ్దుల్ మజీద్, గోపాల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

పాణ్యం : మండలంలో గురువారం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు మద్దూరు ఆసుపత్రి డాక్టర్ సునీత బుధవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని 1–19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ మాత్రలు అందిస్తున్నామన్నారు. పిల్లలను తల్లిదండ్రులు పాఠశాలలకు పంపాలని సూచించారు. అన్ని రకాల ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలకు మాత్రలు అందిస్తున్నామన్నారు. మండలంలో మొత్తం 12,895మంది పిల్లలు ఉన్నట్లు తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

కోడుమూరు రూరల్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అమడగుంట్ల హెచ్‌ఎం అనంతయ్య సూచించారు. బుధవారం మండలంలోని అమడగుంట్ల హైస్కూలులో విద్యార్థినీ, విద్యార్థులకు కబడ్డీ, ఖో–ఖో, 100 మీటర్లు, 200 మీటర్ల పరుగుపందెం పోటీలను నిర్వహించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ ఆగస్టు 15 స్వాతంత్రం దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ మహమ్మద్ రఫీ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నిర్మూలించాలి



మాట్లాడుతున్న డీఎల్‌డీఓ బాలకృష్ణారెడ్డి

కోడుమూరు రూరల్: ఆడ పిల్లలకు చిన్న వయసులో వివాహం చేయడం వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని కర్నూలు డివిజన్ అభివృద్ధి అధికారి బాలకృష్ణారెడ్డి సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో డీఎల్‌డీఓ బాలకృష్ణారెడ్డి.. బాల్య వివాహాల నిషేధం, బడిఈడు పిల్లలను బడిలో చేర్పించడంపై మండలస్థాయి అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బాలికలకు చిన్న వయసులో వివాహం చేయడం వల్ల రక్తహీనత ఏర్పడి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. అలాగే గృహహింసకు గురికావడం, కాన్పుల వల్ల అనారోగ్యానికి గురికావడం జరుగుతుందన్నారు. సిబ్బంది గ్రామాల్లో పర్యటించి యువతులకు 18, యువకులకు 21 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహాలు చేసేలా అవగాహన కల్పించడంతో పాటు, బాలికల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని ఆదేశించారు. తహసీల్దార్ జయన్న, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఐసీడీఎస్ సీడీపీఓ వరలక్ష్మి, ఎంఈఓ శరభయ్య, ఎస్‌బీసీసీ కో–ఆర్డినేటర్ శ్రీనివాసులు, మహిళా పోలీసులు, పీఎస్‌లు, వీఆర్వోలు, ఐసీడీఎస్, డీఆర్‌డీఏ సిబ్బంది పాల్గొన్నారు.

కంబదహాల్‌లో 'మన సచివాలయం - మన ఎమ్మెల్యే'



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్

సి.బెళగల్: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు పొందడంలో ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించి, అర్హులై వారందరికీ సంక్షేమ పథకాలు చేరేలా కృషిచేస్తామని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. బుధవారం సి.బెళగల్ మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలోని సచివాలయంలో మన సచివాలయం – మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులకు సంక్షేమ పథకాలు అందించాన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గంలో పనిచేయడం జరుగుతుందన్నారు. అనంతరం సంక్షేమ పథకాలు రాని ప్రజల సాంకేతిక సమస్యలను తెలుసుకుని వాటని నమోదు చేసుకున్నారు. అంతకుముందు సచివాలయ ఆవరణలో ఉపాధిహామీ అధికారులు నా భూమి – నా దేశం కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ బొంతల మునెప్ప, ఈఓఆర్డీ సందీప్, జయరామిరెడ్డి, రాముడు, రాజు, ఏలియా తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయండి

ఆయా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని మండల అధికారులను ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ఆదేశించారు. బుధవారం ఆయన మండల పరిధిలోని కంబదహాల్, మారందొడ్డి గ్రామాలలో పర్యటించి వివిధ దశాలలో ఉన్న ప్రభుత్వ భవన నిర్మాణాలను, నాడు –నేడు పనులు, సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను పరిశీలించారు.

ఆర్థిక లావాదేవీలపై అవగాహన



మేనేజర్ శ్వేతకు మొక్క అందజేస్తున్న దృశ్యం

కల్లూరు: విద్యార్థులందరూ ఆర్థిక లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కల్లూరు శాఖ మేనేజర్ శ్వేత అన్నారు. స్వాతంత్ర్య అమృత మహోత్సవ సందర్భంగా కల్లూరులోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వాసుదేవయ్య, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు స్టాండింగ్ కమిటీ సమావేశం

కర్నూలు (టౌన్): నగరపాలకలో గురువారం ఉదయం 11 గంటలకు మేయర్ బీవై రామయ్య అధ్యక్షతన నగరపాలక స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నారు. సమావేశంలో నగరపాలక కమిషనర్ భార్గవ్‌తేజ, స్టాండింగ్ కమిటీ సభ్యులు కైపా పద్మలతా రెడ్డి, నగరూరు శ్రీనివాసరావు, జీఎల్‌వీ సుజాత, ఆత్మకూరు నాగలక్ష్మిరెడ్డి, సంగాల సుదర్శన్‌రెడ్డితో పాటు నగరపాలక అధికారులు పాల్గొని అభివృద్ధి పనులపై చర్చించి, నిర్ణయాలు తీసుకోనున్నారని మేయర్ కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

ఇసుక తవ్వకాలతో రైతుల ఇక్కట్లు

కోడుమూరు రూరల్: మండలంలో హంద్రీ నదిలో పొలాలకు వెళ్లే రస్తా వద్ద ఇసుకను తవ్వి ఎడ్లబండ్లపై వ్యాపారస్తులు తరలిస్తుండడంతో భారీ గోతులు ఏర్పాడ్డాయి. దీంతో పొలాలకు వెళ్లే రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇసుకబండ్ల వ్యాపారస్తులు హంద్రీ నదిలో ఒక చోట గాకుండా ఎక్కడపడితే అక్కడ ఇసుకను తవ్వుతున్నారు. పొలాలకు వెళ్లే రస్తా నుంచి బండ్లతో ఇసుకను తరలిస్తుండడంతో పెద్దపెద్ద గోతులు ఏర్పడుతున్నాయి. దీంతో పొలాలకు విత్తనాలు, ఎరువులను తరలించేందుకు రస్తా లేక అష్టకష్టాలు పడుతున్నామని రైతులు గిడ్డయ్య, రామకృష్ణ, చంటి, రాముడు తదితరులు వాపోయారు. రస్తాలో



హంద్రీలో పొలాలకు వెళ్లే రస్తా వద్ద ఇసుక తవ్వకాలు చేపట్టడంతో ఏర్పడిన గుంతలు

ఇసుక తవ్వకుండా అడ్డుకునేందుకు వెళితే తమపైకే దాడికి దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి



సి.బెళగల్‌లో మొక్కను నాటుతున్న ఎంపీపీ బొంతల మునెప్ప



నన్నూరు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న డ్వామా పీడీ అమరనాథ్‌రెడ్డి

ఓర్వకల్లు : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ అమరనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నన్నూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నాభూమి– నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీఓ కుమార్‌సాయినాథ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పీడీతో పాటు ఏపీడీ లక్ష్మన్న, ఎంపీడీఓ శివనాగప్రసాద్, మండల అధ్యక్షులు తిప్పన్న హాజరయ్యారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పీడీ మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, సారవంతమైన నేలను అందించడానికి మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలన్నారు. అనంతరం నేల తల్లికి నమస్కారం చేస్తూ, అమరవీరులకు వందనం తెలుపుతూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ప్రాణేష్‌కుమార్, డైరెక్టర్ నాగ ఎర్రమల, సర్పంచు బ్రహ్మయ్య, పీఆర్ ఏఈ రామసుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు ఫాతిమాబీ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పరిరక్షించాలి

సి.బెళగల్: మొక్కల పెంపకంను ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించాలని ఎంపీపీ బొంతల మునెప్ప అన్నారు. ఉపాధిహామీ పథకం ఆధ్వర్యంలో నా భూమి – నా దేశం కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం అధికారులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఎంపీపీ, స్థానిక సర్పంచ్ పాండురంగన్న హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. భవిష్యత్ తరాల మనుగడకు ప్రజలందరూ మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. మండల ప్రత్యేకాధికారి శ్యామల, ఈఓఆర్డీ సందీప్, ఎంఈఓ ఆదాంబాష, తదితరులు ఉన్నారు.

కల్లూరు: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటిని సంరక్షించాలని మండల ప్రత్యేక అధికారి, సెట్కూరు సీఈఓ రమణ, ఎంపీడీఓ జీవీ రమణమూర్తి అన్నారు. బుధవారం నా భూమి – నా దేశం కార్యక్రమంలో భాగంగా ఉలిందకొండలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ మాసేపోగు సుంకులమ్మ, ఉపాధి హామీ ఏపీఓ మద్దేశ్వరమ్మ, ఈసీ మధుసూదన్‌రావుపాల్గొన్నారు. అలాగే చెట్లమలాపురం, నాయకులు గ్రామాల్లో వైస్ ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ ఎస్.భూపాల్‌రెడ్డి మొక్కలు నాటారు.

కోడుమూరులో భారీ వర్షం



కోడుమూరులోని మునిమందలో భారీగా చేరిన వర్షపునీరు

కోడుమూరు రూరల్ : మండలకేంద్రంలో బుధవారం సాయంత్రం సుమారు గంటకు పైగా ఏకధాటిగా వర్షం కురిసింది. భారీ వర్షంతో పట్టణంలోని మెయిన్‌బజార్, తేరుబజార్, గుంతకంటివీధి, మునిమంద వీధుల్లో మోకాటిలోతుకు పైగా వర్షపునీళ్లు చేరాయి. వర్షం వల్ల ఖరీఫ్ కింద సాగు చేసిన ఉల్లి, కొర్ర, సజ్జ, పత్తి వంటి పంటలకు మేలు చేకూరుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

డిగ్రీ పరీక్షల్లో నలుగురు డిబార్

కర్నూలు (న్యూసిటీ): రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్న డిగ్రీ పరీక్షల్లో బుధవారం నలుగురు విద్యార్థులు డిబారైనట్లు వైస్ చాన్స్‌లర్ ఆచార్య ఎ.ఆనందరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2వ సెమిస్టర్‌కు 9,958 మంది గానూ 8,996 మంది విద్యార్థులు హాజరయ్యారని, మిగతా 962 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.

నూతన వంతెన నిర్మించాలి



ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న కల్లూరు పరిరక్షణ సమితి నాయకులు

కల్లూరు: వక్కెర వాగుపై నూతన వంతెన నిర్మించాలని కల్లూరు పరిరక్షణ సమితి నాయకులు కోరారు. బుధవారం సమితి అధ్యక్షుడు చంద్రశేఖరప్ప ఆధ్వర్యంలో కల్లూరు పెద్దలతో కలసి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని ఆయన స్వగృహంలో కలసి వినతి పత్రం అందించారు. చంద్రశేఖరప్ప మాట్లాడుతూ కల్లూరులో వక్కెర వాగుపై దాదాపుగా 60 సంవత్సరాల క్రితం అప్పటి జనాభాకు సరిపడే విధంగా కాజ్‌వే నిర్మించారన్నారు. ప్రస్తుతం నగరం విస్తరించడంతో ఈ వంతెనపై నిత్యం వేలాది వాహనాలు ప్రయాణిస్తున్నాయన్నారు. కర్నూలు నగరంలోకి చేరుకోవాలంటే ఎంతో కీలకమైన ఈ వంతెన పూర్తి శిథిలావస్థకు చేరుకుందని చెప్పారు. వరదల సమయంలో ప్రవాహాన్ని అంచనా వేయలేక చాలామంది కొట్టుకుపోయిన సంఘటనలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సమితి నాయకులు, కల్లూరు పెద్దలు వాడాల చంద్రశేఖర్‌రెడ్డి, రామకృష్ణ, రమణమూర్తి, గోవిందు, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకు మన ప్రభుత్వం'

కర్నూలు (న్యూటౌన్): కర్నూలు మండలం పడిదెంపాడులో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కర్నూలు ఎంపీడీఓ అజాంఖాన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ హాజరవుతారని తెలిపారు. మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

నేడు గడివేములలో..

గడివేముల: మండల కేంద్రమైన గడివేములలోని సచివాలయం –1 పరిధిలో గురువారం గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌బీ చంద్రశేఖర రెడ్డి బుధవారం తెలిపారు. కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరవుతారన్నారు.

మండల మీట్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివ మల్లేశ్వరప్ప బుధవారం తెలిపారు. కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పాల్గొంటారన్నారు.

నేడు ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ఓర్వకల్లు: ఈ నెల 12వ తేదీన ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీరాములుగౌడు పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్యమే నా జన్మహక్కు నినాదంతో 1947 ఆగస్టు 12వ తేదీన ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు. వేడుకల్లో ఏఐఎస్ఎఫ్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శరత్‌కుమార్, నాయకులు వినయ్, సంతోష్ పాల్గొన్నారు.